# బీఎల్‌డీసీ ఫ్యాన్లు మార్కెట్‌లో విడుదల



కొరుక్కుపేట: ఫ్యాన్ల ఉత్పత్తి రంగంలో రాణిస్తున్న ఓరియంట్ ఎలక్ట్రిక్ సరికొత్త బీఎల్‌డీసీ టెక్నాలజీతో కూడిన ఫ్యాన్‌లను అందుబాటులోకి తెచ్చినట్లు ఆ సంస్థ సీఈవో రాకేష్‌ఖన్నా పేర్కొన్నారు. ఈ మేరకు గురు వారం జరిగిన కార్యక్రమంలో బీఎల్‌డీసీ టెక్నాలజీ కలిగిన రిమోట్ ఫ్యాన్‌లను ఆవిష్కరించారు. రాకేష్ ఖన్నా మాట్లాడుతూ టెక్నాలజీ పెరుగుతుండడంతో మార్కెట్‌లోని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞా నంతో కూడిన ఉత్పత్తులు వస్తున్నాయని తెలిపారు. స్మార్ట్ ఫోన్ మాదిరిగానే తాము స్మార్ట్ ఫ్యాన్‌లను తీసుకుని వచ్చామన్నారు. ఈ బీఎల్‌డీసీ ఫ్యాన్‌లు మార్కెట్‌లో రూ.4,800 నుంచి రూ.8వేల వరకు ధరల్లో లభిస్తున్నాయని అన్నారు. ఫ్యాన్స్ బిజినెస్ హెడ్ మాట్లాడుతూ ఫ్యాన్ల మార్కెట్‌లో చెన్నై నగరం అనుకూలమైన ప్రాంతం అని అన్నారు. తక్కువ విద్యుత్ ఖర్చుతో కూడిన ఓరియంట్ కొత్త ఫ్యాన్‌లు వినియోగదారులకు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు.